Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018


# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 145 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 28 నవంబర్ 2025



# మర్డర్‌ను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ



గద్వాల: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఓ మాజీ సర్పంచ్ కేసును పోలీసులు ఛేదించారు. ఇది హత్యగా ధృవీకరించారు. ఓ పక్కా ప్లాన్ ప్రకారం మాజీ సర్పంచ్‌ను మట్టుపెట్టారని గుర్తించారు. బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళు_న్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా అనుమానించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది. కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశ్య పూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు.

రూ.25లక్షల సుపారీ

కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్‌తో రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమపైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించాడు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు. నాలుగుసార్లు హత్యాయత్నం చేసినా.. పరిస్థితులు అనుకూలించలేదు. ఈ నెల 21న అదునుచూసి జాంపల్లి బస్టాండ్‌కు సమీపంలో చిన్నభీమ రాయుడు బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. చనిపోయాడని నిర్ధరించుకునే వరకూ బైక్ సహా ఈడ్చుకెళ్లారు. బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ కేసులో మిల్లు వీరన్న సహా 10మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

# రైతులపై మొసలి కన్నీరు ఆపండి

**విజయవాడ:** ఐదేళ్ల పాటు రైతులను కనీసంగా కూడా పట్టించుకోని వైకాపా ఇప్పుడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం వింతగా ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ధాన్యం సేకరణ మొదలు, వారికి వివిధ రకాల సాయం అందించడంలో గత ఐదేళ్లలో ఎలా ఉండేదో రైతులే చెబుతారని అన్నారు. రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంట్యా÷ర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022–23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023–24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు.

మూడు నెలల్లో జరగాల్సిన పక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు.

రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

# యువత వల్లే స్టార్టప్ విప్లవం

న్యూఢిల్లీ భారత యువత, ముఖ్యంగా జెన్–జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్‌ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్–జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్–టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్



హైదరాబాద్: పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్–2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్–2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తొలి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న జరిగేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ పంచాయతీ ఎన్నికలు 12,760 గ్రామ పంచాయతీలు, 1,13,534 వార్డులకు జరుగుతాయి. నోటిఫికేషన్ విడుదల కావడంతో పలు చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చండూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి రెవెన్యూ డివిజన్లలోని 159 గ్రామ పంచాయతీలు, 1,442 వార్డులకు నామినేషన్లు జరుగుతోంది. యాదాద్రి – భువనగిరి జిల్లాలో భువనగిరి రెవెన్యూ డివిజన్‌లోని 153 గ్రామ పంచాయతీలు, 1,286 వార్డులకు నామినేషన్లు ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో... తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 166, మంచిర్యాల జిల్లాలో 90, నిర్మల్ జిల్లాలో 136, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 114 సర్పంచ్, వార్డు స్థానాలకు తొలివిడత ఎన్నికలు జరుగుతోంది.

అయితే, హైకోర్టు ఆదేశాల కారణంగా ములుగు, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 32 పంచాయతీలకు ఎన్నికలు జరగవు. తొలి విడతకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలవ్వడంతో.. ఈ దశలో 189 మండలాల్లో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు పూర్తి చేయాలని ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. తొలి విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. తొలి విడత నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 29. ఆ తర్వాత నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశం ఉంది. డిసెంబర్ 11న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ ఎన్నికల కోసం గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ జరుగుతుంది. నోటా (నాన్ ఆఫ్ ది అబౌవ్) ఆప్షన్ కూడా ఉంటుంది.పోలింగ్ పూర్తయిన అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు లేదా తదుపరి రోజు పూర్తి అవుతుంది. మొత్తం 31 జిల్లాల్లో 545 మండలాల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్ల సంఖ్య 1.66 కోట్లు, వీరిలో మహిళలు 85.12 లక్షలు, పురుషులు 81.42 లక్షలు ఉన్నారు. రిజర్వేషన్ల పట్ల వివాదాలు ఉన్నప్పటికీ, బీసీలకు 17.08 శాతం (2,176 పంచాయతీలు) కేటాయించారు. దీనిపై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కీలకం. గత 20 నెలలుగా ప్రత్యేక అధికారులు పరిపాలన చేస్తున్నారు. ఇప్పుడు కొత్త నాయకులు ఎన్నికయ్యే

అవకాశం ఉంది. ఎస్ఈసీ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ (9240021456) ఉంది. మొబైల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఈ ఎన్నికలతో గ్రామాల్లో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మొత్తం ప్రక్రియ డిసెంబర్ 17తో ముగుస్తుంది.

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

హైదరాబాద్: సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

## ఈవీఎంల తనిఖీపై ఫిర్యాదులందలేదు

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఇతర రాష్ట్రాల్లోని ఉప ఎన్నికల్లో ఈవీఎం మెమొరీ, మైక్రో కంట్రోలర్ కాలినట్లు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎన్నికల సంఘం వెల్లడించింది. బిహార్?లోని 243, పలు రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు ఎవరూ ఈవీఎంలు తనిఖీ చేయాలని అడగలేదని తెలిపింది. "ఇటీవల జరిగిన బిహార్ శాసనసభ ఎన్నికలు 2025 ఎన్నికలు, 8 అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాలిపోయిన మెమరీ/మైక్రోకంట్రోలర్‌ను తనిఖీ చేయాలని ఏ అభ్యర్థి నుంచి దరఖాస్తు అందలేదు." అని ఈసీ పేర్కొంది.అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు %జుఎవీ%ల కాలిపోయిన మెమరీ/మైక్రోకంట్రోలర్ లెక్కింపు తర్వాత తనిఖీ, ధృవీకరణపై సవరించిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (%వాశీూ%) జూన్ 17న జారీ చేసినట్లు %జుజ×% తెలిపింది. దీని ప్రకారం ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు పోలైన అభ్యర్థి తర్వాతి స్థానాల్లో ఉన్న నంబర్ 2 లేదా నంబర్ 3 అభ్యర్థులు ఫలితం ప్రకటించిన ఏడు రోజుల్లోపు %జుఎవీ%లను తనిఖీ చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఈసీ పలు విషయాలను తెలిపింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు పోలింగ్ కేంద్రాల్లో (మొత్తం 1,215 పోలింగ్ కేంద్రాలు) %ఎఫూూ% స్లిప్‌లను లెక్కించామని, ఎక్కడా %జుఎవీ% లెక్కింపుతో వ్యత్యాసం రాలేదని వివరించింది. బిహార్?లోని 38 జిల్లాలో ఓటర్? జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన తర్వాత 12 గుర్తింపు పొందిన పార్టీలు లేదా ఓటర్ల నుంచి తొలగింపు, నమోదుపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని చెప్పింది. ఇంకా 2,616 మంది అభ్యర్థులు, 12 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల్లో ఎవరూ కూడా రీ పోలింగ్? నిర్వహించాలని కోరలేదని పేర్కొంది. బిహార్? ఎన్నికలు, వివిధ రాష్ట్రాల్లోని 8 ఉపఎన్నికలు నిర్వహించిన 72 గంటల్లోనే ఇందుకు సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచామని తెలిపింది. ఎన్నికల ముగిసిన ఐదు రోజుల్లోనే గణాంకాలతో సహా పూర్తి వివరాలను ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. కాగా, అంతకుముందు జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం సాధించింది. 243 స్థానాల్లో 202 సీట్లు గెలుచుకొని సత్తా చాటింది.

# కుంభకోణానికి ఆస్కారమే లేదు



హైదరాబాద్: ఇండస్ట్రియల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని

చెప్పుకొచ్చారు. ఇండస్ట్రియల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

## శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన తుపాన్

విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు–పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులు తోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇక 30వ తేదీన నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలో పూర్తిగా భిన్న పరిస్థితులు ఉన్నాయి. మొన్నటి వరకు తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది.

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.

# కొక్కరంచలో రైతులతో ప్రత్యక్షంగా సీఎం పథకాల వివరణ..

**ఇంటింటికీ వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే జయసూర్య..**

**ఉత్తేజిత ప్రతినిధి, నందికొట్కూర్.. నవంబర్ 27**



నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని కొక్కరంచ గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్నా%-%మీకోసం" కార్యక్రమానికి గ్రామస్థులు విశేషంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే జయసూర్య గ్రామంలోని రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి "రైతన్నా%-%మీకోసం" పాంప్లెట్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, రైతులకు అందే ప్రయోజనాలు, సమస్యల పరిష్కార మార్గాలపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అనంతరం రైతుల వ్యక్తిగత సమస్యలు, అభ్యర్థనలు విని వాటిని సంబంధిత అధికారులకు తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు నారపు రెడ్డి, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, లక్ష్మణ్ గౌడ్, చిన్న స్వాములు, యూనిట్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, షరీఫ్ భాష, నాగశేషన్న, నరసింహుడు, జైసింహ, ఆంజనేయులు, నాగేశ్వరరావు, మద్దిలేటి, బుచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, రఫీ, నాగేశ్వర యాదవ్, నడిపెన్న, అమర్నాథ్, పోతు నారాయణ, శివారెడ్డి, సహదేవుడు, జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు. అగ్రికల్చర్ శాఖ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

**-: అధికారి పనితీరుపై హర్షం వ్యక్తం చేసిన సిబ్బంది**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి నవంబర్27- :**



పదోన్నతిపై బదిలీపై వెళ్లిన నందికొట్కూరు సబ్ జైల్ డిప్యూటీ జైలర్ కె ఏ రఘునాథరెడ్డి ని జైల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. గురువారం నందికొట్కూరు సబ్ జైల్ లో డిప్యూటీ జైలర్ గా పని చేస్తున్న కె ఏ రఘునాథరెడ్డి కి అనంతపురం జిల్లా జైల్ జైలర్ గా పదోన్నతి పై బదిలీపై వెళ్తుండటం తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పని చేసిన 5 నెలల కాలంలో ముద్దాయిల విషయంలో చెడు ప్రవర్తనతో జైలుకు వచ్చే ఖైదీల ప్రవర్తన లో ఎన్నో మార్పులు తెచ్చారు. అంతేకాకుండా సిబ్బందికి విధినిర్వహన గురించి పలు విషయాలపై మంచి సూచనలు ఇచ్చారు. ఆయన తీరుపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ వార్డర్లు చంద్రశేఖర్, జహూరళ్ళ, యునుస్, మారెన్న,వైద్యులు డాక్టర్ ప్రవీణ్, న్యాయవాది వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డాబా ప్రారంభోత్సవంలో టిడిపి మాజీ ఇంచార్జి




**ఉత్తేజిత ప్రతినిధి నవంబర్27-,:నందికొట్కూర్ నవంబర్ 27**

నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ గ్రామంలో జాతీయ రహదారి 340 %జ% ప్రక్కన కొత్తగా ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డాబాను నందికొట్కూర్ టిడిపి మాజీ ఇంచార్జ్ తమ్మడపల్లె విక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి డాబా లో పనిచేసే వర్కర్లకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం నందికొట్కూరు నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్చార్జ్ తమ్మడపల్లె విక్టర్ మాట్లాడుతూ యువకులు పరిశ్రమలు స్థాపించుకుంటూ తమ కాళ్లపై తమ నిలబడాలని అలాగే ఇంకొకరికి పని కల్పిస్తూ సమాజంలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు ... నేటి యువతరం ప్రభుత్వ ఉద్యోగం కోసం వేచి చూడకుండా సొంతంగా వ్యాపారాలు మొదలుపెట్టి పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని ఇదేవిధంగా ఉన్నత చదువులు చదివిన మల్లికార్జున సొంత కాలపై నిలబడి మంచి భోజనాశాలను ఏర్పాటు చేసి పదిమందికి ఉపాధి కల్పించడం ఆనందగదాయమని కొనియాడారు ...ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు దినేష్ కుమార్, రామయ్య, శ్రీనివాసులు, వాల్మీకి ప్రెసిడెంట్ గుర్రం బండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దెబ్బతీస్తున్న తుఫాన్లు !

మరో తుఫాన్ ద్వితాహ్ దూసుకుని వస్తోంది. అంది ఎంతటి బీభత్సం సృష్టిస్తుందో అన్న బెంగపట్టుకుంది.తుఫాన్లు వచ్చినప్పుడల్లా రైతన్నలు వణుకుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ ఒక్క రైతుకు సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. అందుకే తుఫాన్లు వస్తున్నాయంటే రైతులకు కన్నీరు రావడంతో పాటు, కంటిమీద కునుకు లేకుండా పోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులను ముంచేస్తున్నారు. అటు కేంద్రం ఆలస్యంగా సర్వే బృదాలను పంపడం, వారు లెక్కలు వేసి పంపే అరకొర సాయం ఎప్పుడో రైతుల ఖాతాల్లోకి పడుతుందో తెలియని దుస్థితి ఉంది. అందుకే ఇప్పుడు పంటలను త్వరగా అమ్ముకునే దుస్థితిలో ఉన్నారు. తుఫాన్ రానుందన్న హెచ్చరికలతో ధాన్యం నూర్పి అమ్మకాలు సాగిస్తున్నారు.తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి దాపురించింది. ప్రతి ఏడాది రాష్ట్రంపై తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. ఈ ఏడాది విరుచుకుపడిన మొంథా తుపాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. ఇప్పటికీ అనేకమందికి సరైన పరిహారం అందడం లేదు. ప్రభుత్వాలు ప్రకటించే సాయం అరకొరగా ఉంటున్నాయి. ఇటీవల నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి రైతులు ఇదే విషయాన్ని వివరించారు. తుపాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా, నష్టాన్ని నివారించలేకపోతున్నామంటూ కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు కూడా చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించినప్పటికీ, పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. పైగా వాతావరణ మార్పుల కారణంగా విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షం కురవడం, వాగులు, వంకలు పొంగి అనూహ్య వరదలు చోటు చేసుకోవడం, విపరీతమైన వేగంతో గాలి వీచడం వంటి వైపరీత్యాలు సాధారణంగా మారుతున్నాయి. దీంతో నష్టం భారీగా పెరుగుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నిజానికి మొంథా తుపాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుపాను బారినపడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తుపాను కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులైనారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగి, 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టమూ ఉంది. అయితే, ప్రభుత్వం రూపొందించిన ఈ లెక్కల మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# తులం బంగారానికి లోన్ ఎంతొస్తుంది..



బ్యాంకులు బంగారంపై లోన్ ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాయి. బంగారం తాకట్టు ఉంటుంది కాబట్టి సురక్షితమైన లోన్‌గా పరిగణిస్తాయి. ఎమర్జెన్సీగా డబ్బులు అవసరమైనప్పుడు వేగంగా లోన్ మంజూరయ్యే మార్గాల్లో గోల్డ్ లోన్ ఒకటిగా చెప్పవచ్చు. అయితే, గోల్డ్ లోన్ తీసుకునే ముందే కొన్ని విషయాలు తెలుసుకోవాలి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై బ్యాంకులు ఎంత రుణం ఇస్తాయి? వడ్డీ రేట్లు ఎంతుండొచ్చు? ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి అనే అంశాలను ఓసారి తెలుసుకుందాం.
చిన్న వ్యాపారుల వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, మీ బంగారానికి భద్రత కూడా తక్కువే. అందువల్ల బంగారంపా రుణాలను పొందేందుకు బ్యాంకు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. వీటిలో ప్రాసెసింగ్ ఫీ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

10 గ్రాములకు ఎంత లోన్ ఇస్తారు?

సాధారణంగా బ్యాంకులు 18 క్యారెట్ల నుంచి 24 క్యారెట్ల బంగారాన్ని తాకట్టుగా పెట్టుకుని లోన్ ఇస్తాయి. బంగారం విలువ కట్టేటప్పుడు ఆభరణాలపై ఉండే రాళ్లు, డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. బ్యాంకులు, బంగారం విలువపై 60 శాతం నుంచి 90 శాతం వరకు లోన్ వస్తుంది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు బ్యాంకులో తనఖా పెట్టాలనుకున్నప్పుడు గరిష్ఠం స్థాయిలో లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు మొగ్గు చూపుతాయి. బంగారం విలువలో 90 శాతం వరకు లోన్ రావచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.140 వేల పైన ఉంది. 90 శాతం లోన్ ఇస్తే మీకు రూ.1200 వేల వరకు లోన్ వస్తుంది. అయితే, బంగారం రేటు రోజు రోజు మారుతుంది కాబట్టి మీరు తీసుకునే సమయంలో ఉన్న విలువ ఆధారంగా లెక్కించుకోవాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు 60 శాతమే ఇవ్వొచ్చు.
వడ్డీ రేట్లు.. బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు రుణాలపై 8 నుంచి 26 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు, వ్యవసాయ ఖర్చుల కోసం తక్కువ వడ్డీ రేటుకే బంగారు రుణాలు ఇస్తాయి. అయితే, రుణ గ్రహీతలు వారి పేరు మీద ఉన్న భూమి శిస్తు రశీదులు చూపెట్టాలి. ఇతర రుణాలపై బ్యాంకులు చక్రవడ్డీ వసూలు చేస్తాయి. బంగారు రుణాలపై సాధారణ వడ్డీ మాత్రమే వసూలు చేస్తాయి. రుణ బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లించకపోతే బ్యాంకులు వివిధ మార్గాల ద్వారా నోటీసులు పంపిస్తాయి. వాటికి గడువు తేదీలోగా స్పందించకపోతే బంగారాన్ని వేలం వేస్తాయి.

# రూ.4 లక్షల కోట్లు పెరిగిన సంపద!



దేశీయ బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు సోమవారం ఆరంభం నుంచే జోష్ లో కొనసాగుతున్నాయి. బాంబే ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ ఒక స్థాయిలో 1000 పాయింట్ల మేర పెరిగింద.
కీలక రాష్ట్రాల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం మార్కెట్లలో జోష్ నింపినట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్ మధ్యాహ్నం 1 గంట సమయంలో 1033 పాయింట్లు పెరిగి 68,514 మార్క్ వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక నిఫ్టీ 50 ఇండెక్స్ సూచీ 317 పాయింట్లు లాభపడి 20,585 మార్క్ పై కొనసాగుతోంది.
రూ.4 లక్షల కోట్లు.. స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగుతున్న క్రమంలో బీఎస్ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ కేవలం 15 నిమిషాల్లోనే రూ. 4.09 లక్షల కోట్లు పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ. 341.76 లక్షల కోట్లకు చేరింది. డిసెంబర్ 3వ తేదీన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.
సెన్సెక్స్‌లో ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్అండ్ టీ, ఎన్‌టీపీసీ, ఎయిర్ టెల్ టాప్ గెయినర్స్ గా ఉన్నాయి. దాదాపు 2 శాతానికిపైగా లాభపడ్డాయి. మరోవైపు.. ఎంఅండ్ఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ సైతం మంచి లాభాల్లో కొనసాగుతున్నాయి. నెస్లే మాత్రమే నష్టాల్లో ప్రారంభమైంది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్ 14 శాతం మేర పెరిగాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 14 శాతం, అదాని పవర్, అదానీ గ్రీన్ ఎనర్జీ 12 శాతం, అదాని ఎంటర్ ప్రైజెస్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మార్ 6- 8 శాతం మేర పెరిగాయి.
కారణాలు ఇవే.. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది.
మార్కెట్లు ఎక్కువల రాజకీయ స్థిరాత్వాన్ని కోరుకుంటాయని, మరోసారి మోడీ సర్కార్ వచ్చే సూచనలతో మార్కెట్లు దూసుకెళ్తున్నట్లు నిపుణులు పేర్కొన్నాయి. మరోవైపు.. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కూడా కలిసి వచ్చింది. యూఎస్ ఫెడరల్ బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్ల పెంపు సూచనలతో ట్రేజరీ యీల్డ్స్ కనిష్ట స్థాయికి పడిపోయాయి. మరోవైపు.. శుక్రవారం రూ. 1,589 కోట్లు విదేశీ మదుపరులు ఇన్వెస్ట్ చేయడం కలిసొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 80 డాలర్ల కిందకు రావడం కూడా సానుకూలంగా మారినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రభుత్వ బ్యాంక్ శుభవార్త.. పెరిగిన వడ్డీ రేట్లు..



దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. మరి ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.
లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజి ట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబం ధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరి మితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం.
రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న పై వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91 రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది.
రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం.
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అక్టోబర్ 1న చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ఇక్కడ వారం నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి
7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతంగా ఉంది. ఎస్‌బీఐలో వడ్డీ రేట్లు ఫిబ్రవరి 15 నుంచి స్థిరంగా ఉన్నాయి. అక్కడ జనరల్ పబ్లిక్‌కు 3 నుంచి 7.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ వస్తుంది. ఇక యెస్ బ్యాంకులో చూసినట్లయితే ఇక్కడ సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు ఇది 3.75 శాతం నుంచి 8.25 శాతంగా ఉంది. నవంబర్ 21 న చివరిసారి ఈ వడ్డీ రేట్లను సవరించింది బ్యాంక్.

ఉత్తేజిత దినపత్రిక

# అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధి పనులకు వైభవంగా అద్వేష్టక శిలాన్యాసము

**రూ.260 కోట్లతో తిరుమల తరహాలో శ్రీవారి ఆలయం**

**దేవతల రాజధాని అమరావతిలా మన రాష్ట్ర రాజదాని అమరావతి**

**ప్రజలందరు ఆరోగ్యం, సంపద, ఆనందంతో జీవించాలి**

**రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ॥ఎ శ్రీనారా చంద్రబాబునాయుడు**



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్27**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయ రెండవ ప్రాకారం అభివృద్ధి పనులకు గురువారం ఉదయం 11 నుండి 11.30 గంటల నడుమ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ॥ఎ శ్రీనారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవర్లను వేంచేపు చేశారు. అనంతరం అర్చకులు చతుర్వేద పారాయణం, నివేదనం, దివ్య సమర్పణ, హెూమం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం నిర్వహించారు. మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ॥ఎ శ్రీనారా చంద్రబాబునాయుడు యాగశాలకు వేంచేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకుల వేద మంత్రాలు, మంళవాయిధ్యాలు, భక్తుల గోవిదంనామస్మరణల నడుమ గౌ॥ఎ ముఖ్యమంత్రివర్యులు పునాది రాయి వేయడంతో ఆలయంలో ద్వితీయ మహాప్రాకారము, చతుర్ద్వార గోపురముల నిర్మాణాము, వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ పవిత్రమైన సంకల్పంతో మన రాజధాని అమరావతిలో తిరుమల తరహాలో శ్రీవేంకటేశ్వర ఆలయాన్ని నిర్మించాలని కృతనిశ్చయంతో పనులకు భూమి పూజ చేశామన్నారు. కృష్ణా నది ఒడ్డున శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తే అదే మనకు శక్తి నిస్తుందన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉండేదో, అదే తరహాలో ఇక్కడ శ్రీవారి ఆలయం ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. శ్రీవారికి అప్రతిష్టపాలు చేసే ఏ పనిని చేయనని, శ్రీవారి సన్నిధిలో ఉన్నపుడు పవిత్రంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా ఓ సామాన్య భక్తునిగా శ్రీవారిని దర్శిస్తున్నానని, గతంలో తప్పు చేసిన వారిని రెండు మూడు తరాల తర్వాత శిక్ష అనుభవించేవారని, ఇపుడు ఈ జన్మలోనే శ్రీవారు శిక్షిస్తున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్టీఆర్ ఉండగా టిటిడిలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని, తాను ముఖ్యమంత్రిగా స్విమ్స్ లో ప్రాణదానం స్కీం ను ప్రారంభించామన్నారు. 23 క్లైమోర్ బాంబులు పెట్టినా శ్రీవారు ప్రాణభిక్ష పెట్టారన్నారు. అమరావతిలో 25 ఎకరాల్లో రూ.260 కోట్లతో అమరావతిలో శ్రీవారి ఆలయాన్ని పూర్తి చేసే బాధ్యత టిటిడి తీసుకోవాలని కోరారు. ప్రతి మనిషికి ఆరోగ్యం, సంపద, సంతోషం ఉండేలా పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా 29 వేల మంది రైతులు, 33 వేల ఎకరాలను ఇచ్చిన రైతులను అభినందిస్తున్నానన్నారు.

అటు తర్వాత, గౌరవ ముఖ్యమంత్రివర్యులు అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి ఆలయంలోని ధ్వజస్తంభానికి, నమస్కరించి, స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ గౌ.ముఖ్యమంత్రివర్యులకు శ్రీవారి లడ్డు ప్రసాదాలు అందించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పి.నారాయణ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ పలువురు టిటిడి బోర్డు సభ్యులు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ కేవీ మురళీకృష్ణ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పలువురు అర్చకులు, శ్రీవారి సేవకులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయింపు, పంపిణీ పక్రియ చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,నవంబర్ 27**




: శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లును కేటాయింపు, పంపిణీ పక్రియ చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనుల పై ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు పూర్తి చేసి అర్హులైన వారికి ప్లాట్లు కేటాయించాలని తెలిపారు. లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేస్తూ జంగిల్ క్లియరెన్స్ పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్ డి ఓ రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడాసెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ,, సూర్యనారాయణమ్మ,తుడా ఈ ఈ రవీంద్రనాథ్, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు ప్రజలకు బుట్టా ప్రతుల్ నాయకుడు కాదు... గుండెల్లో పెట్టుకునే మనిషి.

ఆయన పేరు వినగానే ఇక్కడి ప్రజల కళ్లల్లో మెరుపు%ౌ% మనసుల్లో నమ్మకం%ౌ% మాటల్లో అభిమానం పొంగిపొర్లుతుంది.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 27 గురువారం ఒక మాట ఎప్పుడూ వినిపిస్తుంది "మేము ఎవర్నీ చూసి నమ్మకం పెట్టుకోముకానీ ప్రతుల్ గారిని చూసి మాకు నమ్మకం పెరుగుతుంది" అని అంత ప్రేమఅంత ఆదరణ అంత గౌరవం ప్రతి ఇంట్లో, ప్రతి గడపలో కనిపిస్తుంది.విద్యకు అండగా నిలిచినా... ఉపాధికి దారి చూపినా పార్టీ కార్యకర్తలకు పక్కబలంగా ఉన్నాఎమ్మిగనూరు ప్రజలు ఆయనను చూసేది నాయకుడిగా కాదు 'మనోడు వచ్చినాడు' అన్న తమ వ్యక్తిగత భావంతో.ఓ పేద కుటుంబం సమస్య చెప్పినా, ఓ చదువుకునే అమ్మాయి ఇబ్బంది చెప్పినా, ఓ యువకుడు ఆశతో ఎదురుచూసినా ప్రతుల్ కేవలం స్పందించరు వారికి జీవితం మారే నిర్ణయం తీసుకునే ధైర్యం ఇస్తారు."ప్రతుల్ ఉన్నంత వరకూ ఎమ్మిగనూరు లో ఎవరూ ఒంటరిని కాలేరు."ఈ ప్రేమ%ౌ% ఈ ఆప్యాయత ఈ విశ్వాసం ఇది సాధారణ నాయకుడికి రాదు.ఇది హృదయంలో చోటు దక్కించుకున్న నాయకుడికి మాత్రమే వస్తుంది.ఎమ్మిగనూరు ప్రజల ప్రేమ అనేది ఒక నది లాంటిది%ౌ% దారిలో ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రతుల్ గారి వైపే ప్రవహిస్తుంది.

## పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్27**



పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడంలో ప్రభుత్వానికి ఆర్థికంగా ఉన్నతంగా ఉన్నవారు సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పి4ను అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు. కచ్చపి ఆడిటోరియంలో గురువారం స్వర్ణ ఆంధ్ర 2047 నియోజకవర్గ స్థాయి యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన జరిగింది. ఇరవై శాతంగా ఉన్న పేదలను పది శాతం సంపన్నులు ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు అనేక మంది మార్గదర్శులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతిలో 7,455 మంది బంగారు కుటుంబాలు ఉంటే ఇప్పటి వరకు 6,411 మందిని మార్గదర్శకులుతో అధికారులు మ్యాపింగ్ చేశారని తెలిపారు. ఇందులో మెడికల్ ట్రీట్మెంట్ కోరుకున్న వారే ఎక్కువగా ఉన్నారని, వారిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు దత్తత తీసుకోవడం

జరిగిందని తెలిపారు. మిగిలిన 1044 మందిని త్వరలోనే మ్యాపింగ్ చేయించి ఆదుకుంటామని తెలిపారు. కొంతమంది మార్గదర్శులు వార్డులను కూడా దత్తత తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని వారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సమావేశం అనంతరం కమిషనర్ దత్తత తీసుకున్న ఐదు కుటుంబాల్లో ఒకరికి తోపుడు బండిని అందజేసి ఆదుకున్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.రాజు, మార్గదర్శులు, బంగారు కుటుంబాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇచ్చేంతవరకు కార్మికుల ఆందోళనఆగదు.

రాష్ట్ర కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు హెచ్చరిక.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 27 గురువారం చనిపోయిన 13 మంది పారిశుధ్య కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారి కుటుంబ సభ్యుల తో ఏఐటీయూసీ,ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శివకృష్ణ అధ్యక్షత వహించగా ఈరోజు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బారాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ము నెప్ప ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మున్సిపల్ పరిధిలో కరోనా సమయం నుండి మున్సిపల్ పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన 13 మంది కార్మికుల కార్మికుల పిల్లలకు ఔట్సోర్సింగ్ జీవో నెంబర్ 25 ప్రకారం 2 లక్షల రూపాయలు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.5 సంవత్సరాలుగా ఈ న్యాయమైన కార్మికుల సమస్యను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చేంతవరకు ఆందోళన కొనసాగించాలని వారు కార్మికులను దేశించి మాట్లాడారు. ఐదు సంవత్సరాల నుండి కార్మికులకు ఎక్స్గ్రేసి ఇవ్వకుండా ఉద్యోగాలు ఇవ్వకుండా మున్సిపల్ కమిషనర్ ఎందుకు నిర్లక్ష్యం వహించారు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని తీర్మానం చేసిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి రెకమెండ్ చేసిన కలెక్టర్ సంతకం పెట్టిన ఎందుకు ఉద్యోగాలు కార్మికుల పిల్లలకి ఇవ్వకుండానే వారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సినటువంటి కొబ్బరి నూనె సబ్బులు, యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలు,సరెండర్ లీవ్ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తిమ్మ గురుడు,పట్టణ కార్యదర్శి విజయేంద్ర,సిపిఐ ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి జి.రంగన్న,మండల కార్యదర్శి రాజీవ్,ఐఎఫ్టియు నాయకులు కుమారు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్లప్ప, ప్రతాప్,శివ, యోహాన్,ఈరన్న,రాముడు, హారీఫ్, రంగన్న, శాంతప్ప,నాగరాజు, మల్లన్న, తదితరులు నాయకత్వం వహించారు.

## రెవెన్యూ పరిపాలనకు సంఘీభావం : బి ఎస్ ఎస్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు నవంబర్ 27 గురువారం**



అవమానవీయ ఘటనకు లోనైనా అట్రాసిటీ బాధితురాలైన గోవిందమ్మకు ఎమ్మిగనూరు టౌన్ మిలటరీ కాలనీ నందు ప్లాట్ నెంబర్ 70 ను కేటాయిస్తామని స్థానిక తహసిల్దార్ వారు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రకటన చేసి రెండు వారాలు అయింది, ఇంతలోనే భూ బకాసురులు ఆ స్థలంలో బండలు పాతుకుని అధికారుల పరిపాలనకు ఆటంకం కలగజేయడం వలన బహుజన సమైఖ్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ అధికారులకు సంఘీభావంగా ఆర్ ఐ హాఫీజ్, వీఆర్వో బసవరాజు తో కలసి ఆ స్థలాన్ని పరిశీలించి రెవిన్యూ రికార్డులలో ఎవరి పేరు లేకపోయినా అనాముకులు వచ్చి ఇలా స్థలాన్ని కబ్జా చేస్తే అది చట్ట వ్యతిరేకమని అన్నారు, ఈ స్థలం గోవిందమ్మకు వచ్చేంతవరకు అధికారులకు బహుజన సమైక్య సమితి తరపున సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిబిఎస్ఎస్ అనుబంధ సంఘాలు బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కదిరికోట బతుకమ్మ, సుమాల చార్లెస్, బి ఎస్ ఎస్ నాయకులు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో చివరి దశకు బొందిమడుగుల బ్రిడ్జి పనులు

బ్రిడ్జి పనులను పరిశీలించిన టిడిపి నాయకులు.

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు చొరవతో బందిమడుగుల బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకున్నాయని బందిమడుగుల సర్పంచ్ పూర్వ సలహాదారులు సలింద్ర ప్రతాప్ యాదవ్, మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు లు తెలియజేశారు. గురువారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల నుండి మారెళ్ళ గ్రామానికి వెళ్లవలసిన బ్రిడ్జి పనులను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బొందిమడుగుల నుండి మారెళ్ల మార్గమధ్యంలో అధిక వర్షాల వలన బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని,గత ప్రభుత్వం ఎటువంటి బ్రిజ్ పనులు గత ప్రభుత్వం చేపట్టలేదని టిడిపి నాయకులు తెలియజేశారు.కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి పనులు తొందరగా చేయాలని అధికారులను ఆదేశాలు జారీ చేయడంతో బ్రిడ్జి పనులు ముగింపు దశకు వచ్చాయని వారు తెలియజేశారు.పత్తికొండ వెళ్లడానికి మరియు డోన్ వెళ్లడానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రిడ్జి పనులు చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల ఆర్గనైజర్ కన్వీనర్ మామల్లకుంట తిమ్మప్ప,సలింద్ర వెంకటేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కె.పి అండ్ సన్స్ పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలు పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నేతలు, వ్యాపారవేత్తలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 27 గురువారం ఎమ్మిగనూరు పట్టణం కర్నూల్ రోడ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ కే. సునీల్ కుమార్ ఏర్పాటు చేసిన "కె.పి అండ్ సన్స్" పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవానికి అనేక మంది ప్రముఖులు విచ్చేశారు.ఈ కార్యక్రమానికి బుట్టా శివ నీలకంఠ ,బుట్టా ప్రతుల్ , ప్యాలకుర్తి తిక్కా రెడ్డి , పెద్ద కడుబూరు రమకాంత రెడ్డి , వై. రుద్ర గౌడ్ ,బి.ఆర్.బసి రెడ్డి ,మాధవరం రామకృష్ణారెడ్డి , డాక్టర్ హేమంత్ , అలాగే ప్రజా సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అందరి సమక్షంలో పెట్రోల్ పంప్‌ను ఘనంగా ప్రారంభించారు

## రైతు పండించే ప్రతి గింజ రాష్ట్రానికి బలం!

కన్వీనర్ చంద్రశేఖర్

**ఉత్తేజిత న్యూస్ నవంబర్ 27 సి.బెళగల్**



మండలంలోని యనగండ్ల గ్రామంలో ఎంపీటీసీ తిమ్మulamma ఏర్పాటుచేసిన "రైతన్నా మీకోసం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోయ చంద్రశేఖర్ పాల్గొన్నారు.గ్రామంలో రైతుల ఇళ్లకు తిరిగి కూటమి ప్రభుత్వ పాలన గురించి, అన్నదాత సుఖీభవ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి పంట, ప్రతి గింజ మన రాష్ట్రానికి బలం. రైతులు ఈ రాష్ట్రానికి నిజమైన సంరక్షకులు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో రైతును రాజును చేసేందుకు పంచ సూత్రాల లక్ష్యంతో పని చేస్తున్న మన కూటమి ప్రభుత్వం.రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ.నారా చంద్రబాబునాయుడు, రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండు విడతలను కేంద్ర ప్రభుత్వంతో కలిపి డబ్బులు వేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సిబ్బంది, క్లస్టర్ ఇంచార్జీలు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,రైతులు పాల్గొనడం జరిగింది.

ఉత్తేజిత దినపత్రిక


# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !



గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం పక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్దం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల పక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు.తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

## అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

హైదరాబాద్: భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి నుంచి వేధింపులు ఎదురవడంతో ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది..బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. అయితే వివాహం అయినప్పటినుంచి వేరు కాపురం పెట్టాలని భార్య, అత్తమామలు హరి ప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. కాగా ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో, తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమంలోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా .. అక్కడ అందరి ముందు తన కుమారుడిని దుర్భాషలాడి, విషం తాగి ఆత్మహత్య చేసుకోవాలని తన కుమారుడ్ని రెచ్చగొట్టారని హరిప్రసాద్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగాడు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తన కుమారుడి మృతికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిష్టన్లతో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణమంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం డ్రైవర్ సజీవదహనం!

హైదరాబాద్ హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం జరిగింది. రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. కారు శామీర్‌పేట నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తుంగా ప్రమాదం జరిగింది. శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డుపై కారు దగ్ధమైన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకొచ్చాయి. డ్రైవర్ హీటర్ ఆన్ చేసుకుని పడుకోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. హీటర్ ఎక్కువసేపు ఆన్‌లో ఉండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని%ౌ% డ్రైవర్ నిద్రలేచి డోర్లు ఓపెన్ చేసేందుకు ప్రయత్నించినా అవి తెరుచుకోకపోవడంతో సజీవదహనం అయ్యాడని చెబుతున్నారు పోలీసులు. శామీర్‌పేట నుంచి కీసర వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. మంటల్లో సజీవ దహనమైన డ్రైవర్ హనుమకొండ ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

హైదరాబాద్: చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

**పశ్చిమ%-%వాయువ్య దిశగా పయనం తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన**

హైదరాబాద్:తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ%-%వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది. రేపటి నుంచి మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్రంలో వేటకు వెళ్లినవారు వెంటనే తిరిగి ఒడ్డుకి రావాలని సూచించింది.

## కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ: దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం.ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (%=జూవీ%) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## మొరాయించిన గూగుల్ మీట్..

**దేశవ్యాప్తంగా నిలిచిపోయిన సేవలు**

న్యూఢిల్లీ: ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాగిన్ సమస్యలతో పాటు, చాలామందికి "502 ఎర్రర్" అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారత్‌లోని వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

## రక్షణ సామర్థ్యాన్ని బలోపేతానికి తైవాన్ చర్యలు

**40 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్ కేటాయింపు**

న్యూఢిల్లీ: చైనా నుంచి ముప్పు తీవ్రమవుతున్న వేళ, తైవాన్ తన రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు సంచలన నిర్ణయం తీసుకుంది. రాబోయే ఎనిమిదేళ్లలో రక్షణ రంగం కోసం 40 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 3.3 లక్షల కోట్లు) భారీ బడ్జెట్‌ను కేటాయిస్తున్నట్లు అధ్యక్షుడు విలియం లాయ్ చింగ్-తె ప్రకటించారు. టెక్నాలజీ, ఆవిష్కరణలతో 'అభేద్యమైన తైవాన్'ను నిర్మించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. చైనాతో విభేదాల కారణంగా గత దశాబ్ద కాలంగా డిఫెన్స్ రంగంపై తైవాన్ భారీగా ఖర్చు చేస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి నేపథ్యంలో గత కొన్నేళ్లుగా తైవాన్ తన రక్షణ వ్యయాన్ని పెంచుతోంది. ఈ క్రమంలో, 2027 నాటికి

చైనాను ఎదుర్కొనేందుకు తమ సైన్యం అత్యున్నత స్థాయి యుద్ధ సన్నద్ధతను సాధిస్తుందని లాయ్ బుధవారం తెలిపారు. అమెరికా అధికారులు కూడా చైనా సైనిక చర్యకు ఇదే సమయాన్ని అంచనా వేస్తున్నట్లు గతంలో పేర్కొనడం గమనార్హం. "ప్రజాస్వామ్య తైవాన్‌ను శాశ్వతంగా కాపాడగల రక్షణ సామర్థ్యాలను నెలకొల్పడమే మా అంతిమ లక్ష్యం" అని లాయ్ వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.

## 20 నెలల క్రితమే ముగిసిన కాలపరిమితి

హైదరాబాద్: 2024 ఫిబ్రవరి ఒకటితో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. రాజ్యాంగంలోని 243(3) (ఏ) ఆర్టికల్ ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను ఐదేళ్ల పదవీ కాలం ముగిసేలోపే నిర్వహించాల్సి ఉంటుంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 14(2) ప్రకారం.. పంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియడానికి మూడు నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నది. పాలకవర్గాల గడువు పూర్తి కావడంతో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘంగతేడాది డిసెంబర్ 14న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. కానీ, ఆచరణలో మాత్రం ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. బీసీ రిజర్వేషన్లు, తదితర అంశాలను సాకుగా చూపి.. పంచాయతీ ఎన్నికల నిర్వహణను ఆలస్యం చేస్తూ వచ్చింది. అయితే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యం కాదని భావించి, తాజాగా పంచాయతీ ఎన్నిలకు పచ్చజెండా ఊపడంతో దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి.

## నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి

**వ్యూహాలు పన్నుతున్న ప్రధాన పార్టీ నేతలు**

నిజామాబాద్: ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి మొదలయ్యింది. ప్రధాన ప్రతిపక్షం ఇందుకు వ్యూహాలు పన్నుతోంది. అలాగే అధికార కాంగ్రెస్ పట్టుకోసం ప్రయత్నిస్తోంది. బిజెపి కూడా తన పట్టును నిలుపుకునేందుకు సిద్దంగా ఉంది. మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఇప్పటికే కార్యక్షేత్రంలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి ప్రభుత్వ సలహాదరు సుదర్శన్ రెడ్డి, మరో సలహాదరు షబ్బీర్ అలీలకు ఇద పరీక్ష. ఇక బిజెపి ఎంపి అరవింద్ కూడా తమ పార్టీ కోసం ఎమ్మెల్యేలను కలుపుకుని ముందుకు సాగనున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించ నుండడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. గంట విరామం తర్వాత మధ్యాహ్నా 2గంటల నుంచి కౌంటింగ్ పక్రియ షురూ అవుతుంది. గతంలోనే ఓ మారు నోటిఫికేషన్ రావడంతో అప్పటికే అధికారులు సిద్దంగా ఉన్నారు. ఇప్పుడు అదే విధానంతో ముందుకు సాగనున్నారు. నిజామాబాద్ జిల్లాలో 545 పంచాయితీలు, 5022 వార్డులు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో 532పంచాయితీలు, 4656 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం బుదవారం మొదలు అయ్యింది. రెండో విడత నవంబర్ 30న, 3వ విడత నామినేషన్ల పర్వం డిసెంబర్ 3న ప్రారంభం కానుంది. తొలి విడతకు, రెండో విడతకు మధ్య రెండు రోజుల సమయం ఉంటుంది. రెండో విడతకు మూడో విడతకు మధ్య కూడా రెండు రోజుల సమయాన్ని ఇచ్చింది. నామినేషన్ల పక్రియ ప్రారంభం నుంచి పోలింగ్, కౌంటింగ్ ముగింపునకు మధ్య 14 రోజుల సమయాన్ని ఎన్నికల సంఘం ఇచ్చింది. నిజామాబాద్ జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉండగా మూడు విడతల్లో ఒక్కో విడుత ఎన్నికల్లో చేర్చారు. మొదటి విడుతలో బోధన్ డివిజన్ పరిధిలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పొతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాలున్నాయి. రెండో విడతలో నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాలు పేర్కొన్నారు. మూడో విడుతలో ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్మూర్, ఆలూర్, బాల్కొండ, భీంగల్, డొంకేశ్వర్, కమ్మర్‌పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట, వేల్పూర్, ఏర్గట్ల మండలాలున్నాయి. కామారెడ్డి జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇందులో మొదటి విడుతలో కామారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భిక్కనూర్, బీబీపేట, దోమకొండ, కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి మండలాలకు పోలిం గ్ ఉంటుంది. రెండో విడుతలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగంపేట, నాగిరెడ్డిపేట, గాం ధారి, ఎల్లారెడ్డి, మహ్మద్‌నగర్, నిజాంసాగర్, పిట్లం మండలాలకు ఎన్నికలు ఉంటాయి. మూడో విడుతలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్దకొడప్‌గల్ మండలాలు ఉన్నాయి.

## రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేత

కరీంనగర్: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిలిపివేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాంచంద్రాపూర్‌కు అనుబంధంగా ఉన్న కుర్మపల్లి కొత్త పంచాయతీగా ఏర్పాటు కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని రాంచంద్రాపూర్ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల సంఘం ఈ రెండు గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేసింది. జిల్లాల వారీగా మూడు విడుతల్లో జరిగే మండలాలు కరీంనగర్ జిల్లాలో మొదటి విడుత గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ ఉన్నాయి. రెండో విడతలో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్, శంకరపట్నం,మూడో విడుత వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుస్నాబాద్, సైదాపూర్(వీ) ఉన్నాయి. ఇక జగిత్యాల జిల్లాలో ÷రిదటి విడుత మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఉన్నాయి. రెండో విడుతలో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల ఉన్నాయి. మూడో విడుతలో ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో మొదటి విడుత మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, కాల్వశ్రీరాంపూర్ ఉన్నాయి. రెండో విడుతలో పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం, జూలపల్లి,

మూడో విడుతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ, కోనరావుపేట,చందుర్తి, రెండో విడతలో బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మూడో విడుత గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట ఉన్నాయి.

దీంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థుల సందడి మొదలయ్యింది. బుధవారం నామినేషన్లు మొదలు కావడంతో తొలిదశ గ్రామాల్లో హడావిడి కనిపించింది.

## సంక్రాంతి వరకు ఆప్కో వస్త్రాలపై రిబేటు

అమరావతి: రాష్ట్ర ప్రజలకు ఆప్కో షోరూమ్‌లలో చేనేత వస్త్రాలపై 40 శాతం రాయితీని సంక్రాంతి వరకూ అమలు చేయనున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో ప్రవేశపెట్టిన రాయితీని ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో సక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయితీ అమ్మకాలతో ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో కూడిన ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాయితీ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షోరూమ్‌లలో రోజుకు సరాసరి రూ.3 లక్షలు చొప్పున విక్రయాలు జరిగేవని, రాయితీ ఇవ్వడంతో ప్రస్తుతం రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

విజయవాడ: మార్కెట్లో బంగారం ధర మరోమారు బాగానే పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ.1,27,050కి చేరుకుంది. అదేవిధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,16,460 గాను, 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ. 95, 290 గా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర పెరిగి.. 1,67,100 లుగా ఉంది. ఇటీవల లక్షా 30 వేల మార్క్ దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పెరుగుతున్నాయి. ఈ ఉదయం 7 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్లు 10

గ్రాముల ధర రూ.1,27,050 ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,16,460 ఉంది. వెండి కిలో ధర రూ.1,74,100గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో బంగారం 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.1,27,050. 22 క్యారెట్ల ధర రూ.1,16,460. కిలో వెండి ధర రూ.1,74,100గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,27,050, 22 క్యారెట్లు రూ.1,16,460. వెండి కిలో ధర రూ.1,67,100.

# ఈ సింపుల్ ట్రిక్‌తో షేర్లు వచ్చేలా చేయొచ్చు!

ప్రస్తుతం స్టాక్ మార్కెట్లో ఐపీఓల సీజన్ కొనసాగుతోంది. దాదాపు లిస్టింగ్‌కి వస్తున్న కంపెనీలు మంచి లాభాలు అందిస్తున్నాయి. అయితే, ఐపీఓ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి అలాట్ కావు. కొందరికి ఎన్నింటికి అప్లై చేసుకున్నా అలాట్ కావడం లేదని చింతిస్తుంటారు. అలాంటి వారు ఈ సింపుల్ ట్రిక్ ఫాలో అయితే సరిపోతుంది..




స్టాక్ మార్కెట్లలోకి ఒక్కోసారి పదుల సంఖ్యలో కంపెనీలు ఐపీఓకు వస్తున్నాయి. అలాగే ఈ మధ్య కాలంలో వస్తున్న ఐపీఓలు భారీ లాభాలు అందిస్తున్నాయి కూడా. అయితే, ఐపీఓలో షేర్లు అలాట్ కాని వారు కాస్త నిరాశ చెందుతున్నారు. అయ్యే తాము సరైన సమయంలోనే అప్లై చేసుకున్నా తమకు షేర్లు అలాట్ కాలేదని, లాభాలు దక్కించుకోలేకపోయామే అని చింతిస్తుంటారు. కొందరికి ఎన్ని ఐపీఓలకు దరఖాస్తు చేసినా షేర్లు అలాట్ అవ్వవు. అలాంటి వారి ఆందోళన చెందుతుంటారు. కానీ, కొన్ని సింపుల్ ట్రిక్స్ ద్వారా ఐపీఓలో షేర్లు అలాట్ అయ్యేలా చేసుకోవచ్చు.

ఏదైనా కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అవ్వడాన్ని ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ అంటారు. చాలా కంపెనీలు తమ బిజినెస్‌ను డెవలప్ చేసుకోవాడనికి, పెద్ద మొత్తంలో పెట్టుబడుల కోసం ఐపీఓ ద్వారా నిధులు సమీకరిస్తుంటాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన ఐపీఓలు తమ ఇన్వెస్టర్లకు భారీ లాభాలు తీసుకొస్తున్నాయి. డిసెంబర్ నెలలో వచ్చిన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ఇష్యూస్ ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించాయి. దీంతో ఐపీఓల కోసం రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడుతున్నారు. అయితే అన్ని ఐపీఓలకు భారీ రెస్పాన్స్ వస్తుండటంతో ఓవర్ సబ్‌స్క్రిప్షన్ జరిగి కొందరు ఇన్వెస్టర్లకు షేర్లు అలాట్ కావడం లేదు. దీంతో చాలామంది నిరాశ చెందుతున్నారు. అయితే ఐపీఓలో షేర్లు అలాట్ కావాలంటే కొన్ని సింపుల్ ట్రిక్స్ పాటించాలని నిపుణులు చెబుతున్నారు.

ఎక్కువమంది ఇన్వెస్టర్లు ఐపీఓకు అప్లై చేస్తే అలాట్‌మెంట్ అంత ఈజీగా జరగదు. రీసెంట్ గా చూస్తే రిటైల్ ఇన్వెస్టర్లలో 52 అప్లికేషన్లలో 1 అప్లికేషన్‌లో షేర్లు కేటాయించబడ్డాయి. ఆ తర్వాత పలు ఐపీఓల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. సాధారణ పెట్టుబడిదారులు లో డబ్బును పెట్టుబడి పెట్టేటప్పుడు రిటైల్, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ వర్గాలను జాగ్రత్తగా చూడాలి. అదే విధంగా మీరు ఒకే డీమ్యాట్, పాన్ నంబర్‌తో 10 లాట్‌ల కోసం దరఖాస్తు చేసినప్పుడు అది ఒకే అప్లికేషన్‌గా పరిగణనలోకి వస్తుంది. ఈ 10 లాట్‌లను కుటుంబ సభ్యుల డీమ్యాట్, పాన్ నంబర్‌లతో దరఖాస్తు చేస్తే అది 10 అప్లికేషన్‌లుగా పరిగణనలోకి వస్తుంది. అప్పుడు మీకు లో షేర్లు అలాట్ అయ్యే ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి. అలాట్ చేసుకోవడంలో ఈ ట్రిక్ చాలా ముఖ్యమైనది.

మార్కెట్‌లో బుల్లిష్ ట్రెండ్ కొనసాగుతోంది కాబట్టి ఏ ఐపీఓలో డబ్బులు ఇన్వెస్ట్ చేసినా కచ్చితంగా లాభాలు వస్తాయనుకోవడం పొరపాటు. మొత్తం మార్కెట్ సెంటిమెంట్ బుల్లిష్‌గా ఉన్నప్పటికీ.. ఆ ఐపీఓ వివరాలు చెక్ చేయకుండా, నిపుణుల సలహాలు తీసుకోకుండా ఏ లో డబ్బును పెట్టుబడి పెట్టడం మంచిది కాదు. కొన్నిసార్లు ఐపీఓలు భారీ నష్టాలను మిగుల్చుతాయి. కొన్ని ప్రీమియం రేట్లతో లిస్టింగ్ అయినా తర్వాత పడిపోతుంటాయి. స్టాక్ మార్కెట్లు అంటేనే రిస్క్. అందుకే తొలిసారి ఇన్వెస్ట్ చేసే వారు పూర్తి వివరాలు తెలుసుకుని దిగడమే మంచిది.

# పడిపోతున్న షేర్లు.. కంపెనీ ఏమందంటే?




జొమాటోకు గట్టి షాక్ తగిలింది. రూ.401 కోట్ల మేర జీఎస్‌టీ బకాయిలు చెల్లించాలని నోటీసులు పంపించింది కేంద్రం. దీంతో జొమాటో షేర్లు భారీగా నష్టపోతున్నాయి. ఈ క్రమంలో కంపెనీ స్పందించింది. ఇంతకీ జీఎస్‌టీ డిమాండ్ నోటీసులపై జొమాటో ఏం చెప్పిందంటే?

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో గట్టి షాక్ తగిలినట్లైంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ తాజాగా జొమాటోకు జీఎస్‌టీ డిమాండ్ నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి వసూలు చేసిన డెలివరీ ఫీజుపై జీఎస్‌టీకి సంబంధించిన బకాయిలు చెల్లించాలంటూ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. మొత్తం రూ. 401 కోట్ల మేర బకాయి పడినట్లు ఆ నోటీసుల్లో పేర్కొంది. డెలివరీ అనేది సేవ కాబట్టి 18 శాతం జీఎస్‌టీ కట్టాలని డీజీజీఐ స్పష్టం చేసింది. ఈ క్రమంలో జొమాటో షేర్లు పడిపోతున్నాయి. ఇవాళ్టి ట్రేడింగ్‌లో చూసుకుంటే జొమాటో షేర్లు ఏకంగా 2.68 శాతం నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రస్తుతం ఈ కంపెనీ షేరు రూ. 123.65 వద్ద కొనసాగుతోంది.

జొమాటోకు మొత్తం రూ. 401.70 కోట్ల మేర జీఎస్‌టీ బకాయిలు చెల్లించాలని నోటీసులు ఇచ్చింది డీజీజీఐ. ఈ స్టార్టప్ కంపెనీ 2019, అక్టోబర్ 29 నుంచి 2022, మార్చి 31 మధ్య కాలానికి గానూ జీఎస్‌టీ బకాయిలు దానిపైన పెనాల్టీ, వడ్డీతో కలిపి ఈ మొత్తాన్ని చెల్లించాలని పేర్కొంది. ట్యాక్స్ అధికారులు క్లెయిమ్ చేస్తున్న మొత్తం డెలివరీ ఛార్జీల రూపంలో వసూలు చేసినవే. షోకాజ్ నోటీసులపై జొమాటో స్పందించింది. తమవైపు నుంచి ఎలాంటి పన్ను బకాయిలు లేవని స్పష్టం చేసింది. డెలివరీ భాగస్వాముల తరఫున తాము డెలివరీ ఛార్జీలు వసూలు చేశామని పేర్కొంది. అలాగే కస్టమర్లకు తాము నేరుగా డెలివరీ సేవలు అందించలేదని, పరస్పర ఆమోదంతో కుదుర్చుకున్న నియమ నిబంధనల ప్రకారం.. డెలివరీ భాగస్వాములే ఆ సేవలను అందించారని వివరించింది. ఇది కంపెనీకి వచ్చిన ఆదాయం లేదా లాభం కానందున తాము ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని జొమాటో వివరణ ఇచ్చింది. ప్రస్తుతం కేవలం జీఎస్‌టీ బకాయిలకు సంబంధించిన వివరణ మాత్రమే అడిగారని, ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని కంపెనీ వెల్లడించింది. నోటీసులకు తమ వద్ద సరైన సమాధానం తమ వద్ద ఉందని, దీని వల్ల కంపెనీకి ఎలాంటి నష్టం ఉండబోదని పేర్కొంది. జొమాటోలో కస్టమర్ ఫుడ్ ఆర్డర్ చేసినప్పుడు బిల్లులో మూడు అంశాలు ఉంటాయి. అందులో ఆహార పదార్థాల ధర ఒకటి. మరొకటి ఫుడ్ డెలివరీ ఛార్జీ. సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నవారికి దీని నుంచి మినహాయింపు ఉంటుంది. మూడోది ఆహారం ధర, ప్లాట్‌ఫామ్ ఫీజుపై ఐదు శాతం పన్ను. ఈ ట్యాక్స్‌ను జీఎస్‌టీ మండలి 2022 జనవరి నుంచి అమలు చేస్తోంది.

# రూ.10 వేలకు రూ.1లక్ష లాభం!

ఒక్క ఏడాదిలోనే ఏకంగా వెయ్యి శాతానికిపైగా పెరిగి మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది ఓ కంపెనీ స్టాక్. 2023 తొలినాళ్లలో రూ.11 వద్ద ఉన్న షేరు ఇప్పుడు రూ.122 పైన ట్రేడింగ్ అవుతోంది. రూ.10 వేలు పెట్టిన వారికి రూ.1 లక్ష మేర లాభాలు ఇచ్చింది. ఆ స్టాక్ గురించి తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు అంటేనే రిస్క్. లాభాలు వచ్చే అవకాశం ఎంత ఉంటుందో అంతకు మించి నష్టపోయే ప్రమాదమూ ఉంటుంది. అయితే, సరైన అవగాహనతో సరైన స్టాక్‌ను ఎంచుకోగలిగితే మాత్రం లాభాలు అందుకోవచ్చని చాలా కంపెనీల స్టాక్స్ నిరూపించాయి. అలాంటి ఓ కంపెనీ తమ ఇన్వెస్టర్లకు ఒక్క ఏడాదిలోనే మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. రూ.10 వేలను రూ.1 లక్షపైన చేసింది. అదే ప్రముఖ ఆర్థిక సంస్థ ఇంటెలివేట్ క్యాపిటల్ వెంచర్స్ ఈ షేర్లు కొన్న వారికి 2023 ఏడాదిలో ఇప్పటి వరకు వెయ్యి శాతానికిపైగా లాభాలు అందాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా పలు సవాళ్లు ఎదురయ్యాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం, ద్రవ్యోల్బణం, ముడి చమురు ధరల పెరుగుదల, ప్రజల వినియోగసామర్థ్యం తగ్గిపోవడం వంటి చాలా



ప్రతికూలతలు ఎదురైనప్పటికీ భారత మార్కెట్లు నిలదొక్కుకుని సరికొత్త గరిష్ఠాలకు చేరుకున్నాయి. అందుకు పలు రంగాలు కీలక పాత్ర పోషించాయని చెప్పవచ్చు. మరోవైపు.. కొన్ని స్టాక్స్ అదరగొట్టే రిటర్న్స్ అందించాయి. పెన్నీ స్టాక్స్ విషయానికి వస్తే ఇంటెలివేట్ క్యాపిటల్ వెంచర్స్ తమ వాటాదారులకు భారీ లాభాలు అందించింది. 2023 తొలినాళ్లలో ఇంటెలివేట్ క్యాపిటల్ వెంచర్స్ కంపెనీ స్టాక్ ధర రూ. 11.63 వద్ద ఉండగా.. ఇప్పుడు అది రూ.122.11కు చేరింది. ఈ ఏడాది కాలంలో ఏకంగా 950 శాతానికి పైగా పెరిగింది. అంటే ఏడాది క్రితం రూ.10 వేలు పెట్టి ఈ కంపెనీ షేర్లు కొనుగోలు చేసి ఉన్నట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ. 1.05 లక్షలకుపైగానే ఉంటుంది. అంటే ఈ 12 నెలల కాలంలోనే రూ.10 వేలకు రూ.1 లక్ష సంపాదించిన ట్లవుతుంది. ఈ 2023లో డిసెంబర్‌తో కలుపుకొని 12 నెలల్లో చూసుకుంటే 10 నెలల పాటు లాభాల్లోనే కొనసాగింది. ఏప్రిల్ లో స్తబ్ధుగా కొనసాగగా.. నవంబర్ లో కాస్త ఒడుదొడుకులకు లోనై నష్టాల్లోకి వెళ్లింది. అయితే మళ్లీ పుంజుకుని రాణిస్తోంది. పాజిటివ్ గా కొన సాగిన 10 నెల్లలో ఈ కంపెనీ రెండంకెల లాభాలు అందించింది. డిసెంబర్ 27, 2023 రోజు ట్రేడింగ్ చూసుకుంటే ఇంటెలివేట్ క్యాపిటల్ వెంచర్స్ స్టాక్.. 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ప్రస్తుతం రూ.128.21 వద్ద కొనసాగుతోంది. ఈ కంపెనీ 52 వారాల గరిష్ఠ స్థాయి ఇదే కావడం గమనార్హం. అలాగే 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.11.63 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.573.82 కోట్లుగా ఉంది.

# ప్రియాంక గాంధీకి షాక్.. ఈడీ ఛార్జ్‌షీట్‌లో పేరు..

కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ - ఈడీ షాక్ ఇచ్చింది. మనీ లాండరింగ్ కేసులో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో ప్రియాంక గాంధీ పేరును ప్రస్తావించింది. ఇక ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరును కూడా ఈడీ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. అయితే వీరిద్దరి పేర్లు నిందితుల కింద ప్రస్తావించకపోవడం గమనార్హం. ఇక ఏ మనీలాండరింగ్ కేసులో ప్రియాంక గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేర్లను ఈడీ ప్రస్తావించిందంటే?



ఓ ఎన్‌ఆర్‌ఐ దాఖలు చేసిన కేసులో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా పేరును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ - ఈడీ.. తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ఎన్‌ఆర్‌ఐ వ్యాపారవేత్త సీసీ థంపి, బ్రిటన్‌కు చెందిన సుమిత్ చద్దాపై నమోదైన మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో ప్రియాంక గాంధీ, రాబర్ట్ వాద్రా పేర్లను ఈడీ చేర్చింది. అయితే ఇద్దర్నీ నిందితుల జాబితాలో మాత్రం ఈడీ ఇప్పటివరకు చేర్చలేదు. హర్యాణాలో భూములు, ఆస్తులు కొనుగోలుకు సంబంధించి దాఖలైన మనీ లాండరింగ్ కేసులో విచారణ జరుపుతున్న ఈడీ అధికారులు.. ఆ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా.. అందులో రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ పేర్లను చేర్చారు. ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా 2006 లో హర్యాణా ఫరీదాబాద్‌లోని అమీపూర్ గ్రామంలో ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ అయిన హెచ్‌ఎల్ పహ్వా వద్ద 40 ఎకరాల భూమిని కొన్నారు. 2010 లో అదే భూమిని తిరిగి పహ్వాకు విక్రయించారు. అదే విధంగా 2006 లో అమీపూర్‌లో హెచ్‌ఎల్ పహ్వా ద్వారా.. ప్రియాంక గాంధీ ఓ ఇంటిని కూడా కొనుగోలు చేశారు. 2010 లో అదే ఇంటిని తిరిగి పహ్వాకు అమ్మారు. అయితే ఈ భూములు, ఇల్లు కొనుగోలు సమయంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు అన్నీ విదేశాల నుంచి అక్రమంగా వచ్చాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల ప్రధాన ఆరోపణ. విదేశాలకు చెందిన సీసీ థంపి, సుమిత్ చద్దా ద్వారా ప్రియాంక గాంధీ, ఆమె భర్త వాద్రా భూముల కొనుగోలు ద్వారా మనీలాండరింగ్ పాల్పడ్డారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ హెచ్‌ఎల్ పహ్వా నుంచే అదే అమీపూర్ గ్రామంలో సీసీ థంపి సుమారు 486 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. మరోవైపు.. రాబర్ట్ వాద్రాకు సీసీ థంపికి సంబంధాలు ఉన్నట్లు ఈ కేసులో గతంలో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్లలో ఆరోపించింది. ఇక ఈ లావాదేవీలకు సంబంధించి ఆయుధ డీలర్ అయిన సంజయ్ భండారికి సీసీ థంపి, సుమిత్ చద్దా సహాయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సంజయ్ భండారికి.. సీసీ థంపి, సుమిత్ చద్దాలు సన్నిహితులను ఈడీ తెలిపింది. ఇక ఈ కేసుకు సంబంధించి రాబర్ట్ వాద్రాతోపాటు సంజయ్ భండారీ, సీసీ థంపి, సుమిత్ చద్దాలపై ఢిల్లీ కోర్టులో ఈడీ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. ఇప్పటికే సీసీ థంపి, సుమిత్ చద్దాలను ఈడీ అధికారులు అరెస్టు చేశారు.

లండన్‌లో ఉన్న 12 బ్రయాన్‌స్టన్ స్క్వేర్ ఫ్లాట్‌ను రాబర్ట్ వాద్రా కోరిక మేరకు సీసీ థంపి పునరుద్ధరణ పను చేపట్టారని ఈడీ కోర్టుకు తెలిపింది. లండన్‌లోని 12 బ్రయాన్‌స్టన్ స్క్వేర్, 6 గ్రోస్వెనర్ హిల్ కోర్ట్, లండన్‌తో సహా అనేక విదేశీ ఆస్తులు సంజయ్ భండారీకి చెందినవని ఈడీ దర్యాప్తులో తేలింది. అయితే ఈ రెండు ఆస్తుల్ని అక్రమంగా వచ్చిన డబ్బుతో కొనుగోలు చేశారని పేర్కొంది. సీసీ థంపి, సుమిత్ చద్దా ఈ నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులను దాచిపెట్టి వినియోగించుకున్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే సంజయ్ భండారీకి చెందిన రూ.26.55 కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. మరోవైపు.. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సంజయ్ భండారీ 2016 లోనే బ్రిటన్‌కు పారిపోయారు. అయితే మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ భండారీని వెనక్కి తీసుకొచ్చేందుకు ఈడీ, సీబీఐ చేసిన వినతికి బ్రిటన్ సర్కారు ఈ ఏడాది జనవరిలో ఆమోదం తెలిపింది.

# లగ్జరీ హెూటళ్లకు బిల్లులు టోకరా..


క్రికెటర్‌గా అప్పుడప్పుడే అడుగులు వేస్తున్నాడు. ఇంకా జాతీయ జట్టుకు కూడా ఆడనే లేదు. అంతలోనే పక్కదారి పట్టాడు. క్రికెట్ నుంచి పక్కకు తప్పుకుని జల్సాలకు అలవాటు పడ్డాడు. వాటి కోసం మోసాలకు తెరతీశాడు. పాతికేళ్ల వయసులోనే లక్షలు, కోట్లలో మోసాలకు పాల్పడ్డాడు. చివరికి టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్‌ను కూడా వదల్లేదు. తప్పించుకు తిరుగుతూ విదేశాలకు పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. అతడో 25 ఏళ్ల యువ క్రికెటర్. గ్రౌండ్‌లో కష్టపడి కెరీర్‌ను నెలకొల్పాల్సిన సమయం అది. కానీ ఆట నుంచి ధ్యాస తప్పి లగ్జరీకి అలవాటు పడ్డాడు. అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదించడం, వాటిని జల్సాలకు వినియోగించుకోవడం ప్రారంభించాడు. దీంతో వేషాలు మార్చుతూ, అబద్ధాలు చెప్తూ పలువురిని మోసం చేశాడు. లగ్జరీ హెూటళ్లలో బస చేసి.. డబ్బులు చెల్లించకుండానే పరారయ్యేవాడు. పైగా టీమిండియా క్రికెటర్ రిషబ్ పంత్‌ను కూడా మోసం చేశాడు. ఎంతలా అంటే పంత్ నుంచి ఏకంగా రూ.1.6 కోట్లను లాగేశాడు. అతడే మృణాంక్ సింగ్. చివరికి దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నించగా.. ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. హర్యాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన మృణాంక్ సింగ్ గతంలో హర్యాణా అండర్-19 జట్టుకు ఆడాడు. ఆ తర్వాత క్రికెట్‌కు గుడ్ బై చెప్పి మోసాలకు తెరలేపాడు. 2014 నుంచి 2018 వరకు ఓ ఐపీఎల్ జట్టుకు ఆడానని చెప్పి.. కొందరు మహిళలను, మరికొన్ని అంతర్జాతీయ బ్రాండ్ సంస్థలను మోసం చేశాడు. ఇక పలు లగ్జరీ హెూటళ్లను మోసగించి రూ.లక్షల్లో బిల్లు ఎగ్గొట్టి పరారైన మాజీ క్రికెటర్ మృణాంక్ సింగ్‌ను ఎట్టకేలకు ఢిల్లీ పోలీసులు వల వేసి పట్టుకున్నారు. అయితే మృణాంక్ సింగ్ బాధితుల్లో టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ కూడా ఉండటం గమనార్హం. ఐపీఎస్ అధికారిని అంటూ ఒకసారి మరోసారి ఐపీఎల్ క్రికెటర్ అంటూ కొత్త కొత్త వేషాలు వేసి మోసాలకు పాల్పడ్డాడు. చివరికి దేశం విడిచి విదేశాలకు పారిపోతుండగా ఢిల్లీ పోలీసులకు దొరికాడు. అనంతరం మృణాల్ సింగ్‌ను విచారణ చేసిన పోలీసులు.. అతడి నేర చరిత్ర చూసి షాక్ అయ్యారు.

2022లో మృణాంక్ సింగ్.. ఢిల్లీలోని ఓ ఫేమస్ ఫైవ్ స్టార్ హెూటల్‌లో వారం రోజుల పాటు ఉన్నాడు. తాను క్రికెటర్‌నంటూ అందరికీ పరిచయం చేసుకున్నాడు. అయితే వారం రోజులకు హెూటల్ బిల్లు రూ.5.53 లక్షలు కాగా.. తన స్పాన్సర్ కంపెనీ డబ్బులు చెల్లిస్తుందని చెప్పి.. అక్కడి నుంచి మెల్లిగా జారుకున్నాడు. అయితే మృణాంక్ సింగ్ మాటలు నమ్మిన ఆ హెూటల్ సిబ్బంది తమ బ్యాంకు వివరాలను అందించగా.. రూ.2 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఫేక్ డీటెయిల్స్ పంపించాడు. అయితే తర్వాత తాము మోసపోయామని గ్రహించిన హెూటల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో 2022 ఆగస్టులో ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే మృణాంక్ సింగ్ దొరక్కపోవడంతో అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి లుక్ అవుట్ సర్క్యులర్ ఇచ్చారు. ఈ క్రమంలోనే డిసెంబరు 25 వ తేదీన హాంకాంగ్‌కు వెళ్లేందుకు మృణాంక్ సింగ్.. ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు వెళ్లగా.. ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆ సమయంలో కూడా తాను సీనియర్ ఐపీఎస్ అధికారిని అంటూ కొత్త డ్రామా ఆడినా దాన్ని గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిని ఢిల్లీ పోలీసులకు అప్పగించారు.

అనంతరం మృణాంక్ సింగ్‌ను విచారణ చేసిన పోలీసులకు మరిన్ని మోసాలు వెలుగుచూశాయి. తాను కర్ణాటక ఏడీజీపీని పలు హెూటళ్లు, రిసార్టులను మృణాంక్ సింగ్ మోసం చేసినట్లు గుర్తించారు. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌ను కూడా ఇతడు మోసం చేసినట్లు పోలీసులు తేల్చారు. లగ్జరీ బ్రాండ్‌ల వ్యాపారం చేస్తున్నానని.. వాటిని తక్కువ ధరకే విక్రయిస్తానంటూ పంత్‌ను వలలో వేసుకున్నాడు. 2020 నుంచి 2021 మధ్య అతడి నుంచి ఏకంగా రూ.1.63 కోట్లు కొట్టేసినట్లు పోలీసులు విచారణలో గుర్తించారు.

# దేశంలో కరోనా ఉద్ధృతి.. ఒక్కరోజే ఆరుగురు మృతి, 692 కేసులు

భారత్‌లో మరోసారి కొవిడ్ కోరలు చాస్తోంది. కేసులు, మృతుల సంఖ్య పెరుగుతోంది. వైరస్ మరోసారి విజృంభిస్తోందని వస్తున్న వార్తల వేళ.. అన్ని రాష్ట్రాలు కరోనా టెస్ట్‌ల సంఖ్యను భారీగా పెంచుతున్నారు. మరోవైపు.. శాంపిల్స్‌ను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు తరలించి ఏ రకమైన వేరియంట్ సోకిందని తేల్చుతున్నారు. ఇక ఒక్కరోజులోనే దేశంలో 692 కేసులు, 6 మరణాలు సంభవించడం మరోసారి కొవిడ్ ఉద్ధృతిని తెలియజేస్తోంది. దేశంలో కరోనా వైరస్ చాప కింద నీరు లాగా వ్యాప్తి చెందుతోంది. రోజు రోజుకూ కొత్త కేసుల సంఖ్య, మరణాల సంఖ్య పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తాజాగా కరోనా బారిన పడి ఒక్కరోజే ఆరుగురు మృత్యువాత పడటం సంచలనంగా మారింది. మరోవైపు.. దేశంలో గత 24 గంటల్లో కొత్తంగా 692 మంది కొవిడ్ బారిన పడ్డారు. ఇక దేశంలో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 4097 కు చేరింది. కొత్త వేరియంట్ జేఎన్ 1 కారణంగానే దేశంలో కొత్త కరోనా కేసుల్లో భారీగా పెరుగుదల వస్తోందని నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. దేశంలో గత 24 గంటల్లో 692 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయని.. ఈ కేసులతో కలిపి మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4097కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాలు వెలువరించింది. ఇక కొత్తగా కొవిడ్ సోకి ఆరుగురు మృత్యువాత పడినట్లు పేర్కొంది. ఇందులో ఇద్దరు మహారాష్ట్రకు చెందిన వారు ఉండగా.. ఢిల్లీ, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్ నుంచి ఒక్కొక్కరు ఉన్నట్లు వెల్లడించింది. ఇక కొవిడ్ వెలుగు చూసినప్పటి నుంచి





ఇప్పటివరకు మొత్తం 4,50,10,944 కొవిడ్ కేసులు నమోదయ్యాయని.. మృతుల సంఖ్య 5,33,346 కి చేరినట్లు తెలిపింది. ఇకదేశ రాజధాని ఢిల్లీలో బుధవారం తొలి జేఎన్ 1 కరోనా వేరియంట్ కేసు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ వెల్లడించారు. మరో రెండు ఒమిక్రాన్ కేసులు వెలుగు చూసినట్లు తెలిపారు. బుధవారం వరకు దేశంలో 109 జేఎన్ 1 వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే దేశంలో నమోదవుతున్న పాజిటివ్ కేసుల వివరాలను నమోదు చేయాలని ఢిల్లీ ఎయిమ్స్ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎక్కడెక్కడ భారీగా కేసులు నమోదు అవుతున్నాయనే విషయాలను పంచుకోవాలని సూచించింది.

# ప్రెగ్నెంట్స్ తినొచ్చా..

ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. మరీ ముఖ్యంగా ఫుడ్ విషయంలో ఈ నేపథ్యంలో బొప్పాయి తినొచ్చా లేదా అనే అనుమానం ఉంటుంది. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు కొన్ని ఫుడ్స్ తినకపోవడమే మంచిది. అందులో బొప్పాయి ఒకటి. బొప్పాయి తింటే అబార్షన్ అవుతుందని చాలా మంది చెబుతారు. దీని గురించి కొండట్టి, మలబార్ మెడికల్ సెంటర్ డా. సఫియా మూసా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ఈ విషయాన్ని పంచుకున్నారు. పండిన బొప్పాయి.. పండిన బొప్పాయి గర్భిణీలకు చాలా మంచిది. ఇందులో విటమిన్ ఎ, బి,సిలు పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల, గర్భిణీలకు మంచిదని సఫియా మూసా చెప్పింది. ప్రెగ్నెంట్స్ చాలా మంది మలబద్ధకంతో బాధపడతారు. బొప్పాయి తింటే ఆ సమస్య తగ్గిపోతుంది. పండిన బొప్పాయి తింటే మంచిదే. కానీ, పచ్చి బొప్పాయి తినొద్దు. పచ్చి బొప్పాయిలో పపైన్ ఉంటుంది. ఇది ఊబకాయానికి కారణమవుతుంది. అందుకే దీనిని అస్సలు తినొద్దు..







పండిన బొప్పాయితో లాభాలు..

పండిన బొప్పాయిలో విటమిన్స్ ఎ, బి, సి అలాగే పొటాషియం, బీటా కెరోటిన్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది గర్భిణీల ఆరోగ్యానికే కాదు.. వారికి పుట్టబోయే పిల్లల నరాల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. గర్భధారణ సమయంలో మంచి ఇమ్యూనిటీని పెంచి అనేక సమస్యల నుంచి కాపాడతాయి. ఈ పండుని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఉదయాన్నే అలసటగా ఉన్నవారు బొప్పాయి తినడం మంచిది. దీని వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ పెరుగుతుంది. అయితే, బొప్పాయి డాక్టర్ సలహాతో తీసుకుంటే తల్లిపాలు పెరుగుతాయి.

ఎలాంటి వాటిని ఎంచుకోవాలి..

మంచిగా పండిన పండుని ఎంచుకోవాలి. ఇది ఆరెంజ్ కలర్‌లో ఉంటుంది. పాడైపోయిన బొప్పాయి తినకపోవడం మంచిది. అయితే, తినే ముందు కచ్చితంగా డాక్టర్‌ని అడిగి తినాలి. అతిగా తీసుకోకూడదు. ఈ పండు తిన్నప్పుడు మీకు అసౌకర్యం, అజీర్ణం లేదా రక్తస్రావం అనిపిస్తే డాక్టర్‌ని సంప్రదించాలి.






# పేషెంట్స్.. సీతాఫలం తినొచ్చా..?



షుగర్ సీతాఫలం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనకు తెలుసు. అయితే, కొంతమందికి సీతాఫలం తినడానికి కొన్ని సందేహాలు ఉంటాయి. మార్కెట్లో సీతాఫలాలు సందడి చేస్తున్నాయి. అమృతంలా ఉండే ఈ పండును ఇష్టపడనివారుండరు. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు.. ఎంజాయ్ చేస్తూ తింటూ ఉంటారు. దీని రుచిలోనే కాదు.. పోషకాలూ అద్భుతంగా ఉంటాయి. దీనిలో సి-విటమిన్‌తోపాటు ఎ, బి, కె విటమిన్లూ, ప్రొటీన్లూ, కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. సీతాఫలం తింటే..రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇది శరీరానికి చలువ చేయడంతో పాటు రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. ఇందులో ఉండే కాపర్ మనం తీసుకునే ఆహారం త్వరగా జీర్ణమవడంలో సహాయపడుతుంది. అయితే కొంతమంది.. దీని తినడానికి సందేహిస్తూ ఉంటారు. సీతాఫలం గురించి వారికి ఎన్నో అనుమానాలు ఉంటుంటాయి.

బరువు పెరుగుతారా..? సీతాఫలం తింటే.. బరువు పెరుగుతారనే సందేహం చాలామందికి ఉంటుంది. అయితే, ఇది అపోహ మాత్రమే అని నిపుణులు అంటున్నారు. సీతాఫలంలో కొవ్వులు, క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావన కలిగేలా చేస్తుంది. తద్వారా ఎక్కువ సమయం ఆహారం తీసుకోకుండా ఉండి క్రమంగా బరువు తగ్గచ్చు. సీతాఫలంలో ఉండే విటమిన్ బి6 కడుపుబ్బరం, అజీర్తి, అల్సర్లు.. వంటి సమస్యల నుంచి విముక్తి కలిగిస్తుంది.

పీసీఓఎస్ ఉంటే తినొచ్చా..? పీసీఓఎస్ ఉన్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా అలసట, నీరసం, మూడ్ స్వింగ్స్, చికాకు.. వంటివి సమస్యలు ఎదరువుతాయి. సీతాఫలంలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఐరన్ ఈ సమస్యలను దూరం చేస్తుంది. పీసీఓఎస్ ఉన్నవారు సీతాఫలం తింటే.. మంచిదని నిపుణులు అంటున్నారు. ఈ పండులోని ఫైబర్ – గర్భిణుల్లో మలబద్ధకాన్ని తగ్గించడంతో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు – వికారం, వాంతులు.. వంటి సమస్యలకు చెక్ పెడుతుంది.



గుండె సమస్యలు ఉంటే మంచిది కాదా..? శరీరంలో మెగ్నీషియం లోపిస్తే గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి మెగ్నీషియం నిండి ఉన్న సీతాఫలం ఆ సమస్యను నివారిస్తుంది. ఇక ఇందులో ఉండే ఇతర ఖనిజాలు, విటమిన్ 'సి' రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరిచి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. షుగర్ ఉంటే తినకూడదా..? సీతాఫలం చాలా మధురంగా ఉంటుంది. దీంతో, షుగర్ పేషెంట్స్ సీతాఫలం తినడానికి సందేహిస్తూ ఉంటారు. అయితే, సీతా ఫలంలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహ ఉన్న వారు ఎలాంటి భయం లేకుండా సీతా ఫలాన్ని తినవచ్చు. అయితే, మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

# రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతున్నారా..?










అయితే ఈ ఆనారోగ్యాల ముప్పు తప్పదు జాగ్రత్త..!

రాత్రి త్వరగా నిద్రపోయి, తెల్లవారుజామునే నిద్రలేవాలని పెద్దలు అంటూ ఉంటారు. అయితే, మనలో చాలామంది దీనికి రివర్స్ ఫాలో అవుతూ ఉంటారు. ఈ డిజిటల్ యుగంలో.. యువత, కాలేజీ స్టూడెంట్స్ అర్ధరాత్రి వరకు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ముందేసుకుని కూర్చుంటున్నారు. కొందరు పనిలో పడి.. రాత్రి 12 దాటినా మెలకువగానే ఉంటున్నారు. రాత్రి బాగా పొద్దుపోయాక నిద్ర పోవడం, ఆలస్యంగా లేవడం వల్ల మన 'జీవ గడియారంలో ఎన్నో మార్పులు జరుగుతాయని నిపుణులు అంటున్నారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. బ్రిటన్‌లోని నార్త్ వెస్ట్రన్, సర్రే యూనివర్సిటీలు ఇటీవల జరిపిన పరిశీలన ప్రకారం.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారిలో డయాబెటిస్, మానసిక సమస్యలు, నాడీ సంబంధ సమస్యలు, ఉదర కోశ, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతాయని వెల్లడైంది.

ఆయుర్దాయం తగ్గిపోతుంది.. లాన్సెంట్ ఆరోగ్య అధ్యయనంలో భాగంగా దక్షిణ కొరియాలోని 3757 మందిని ఒక బృందం పరిశీలించింది. 16.7 సంవత్సరాల పరిశోధన తర్వాత, 40 నుంచి 69 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు నిద్రపోవడానికి ఎక్కువ సమయం తీసుకునేవారి ఆయుర్దాయం తగ్గే ప్రమాదం ఉందని గుర్తించారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి నిద్ర చాలా ముఖ్యమైన అధ్యయనం స్పష్టం చేసింది.




అభిజ్ఞా పనితీరు దెబ్బతింటుంది.. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోవడం వల్ల.. జ్ఞాపకశక్తి, నిర్ణయం తీసుకోవడం, సమస్య-పరిష్కారం వంటి అభిజ్ఞా విధులు దెబ్బతింటాయి. ఇది ఏకాగ్రత, ఉత్పాదకతపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది. శారీరక, మానసిక శ్రేయస్సు కోసం నిద్ర చాలా అవసరం. దీర్ఘకాలిక నిద్రలేమి అభిజ్ఞా పనితీరు, మానసరిక స్థితి, మొత్తం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. బరువు పెరుగుతారు.. నిద్రవిధారం క్రమరహితంగా ఉంటే.. హార్మోన్ల సమతుల్యతపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఆకలి, జీవక్రియలను నియంత్రిస్తాయి. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయేవారికి.. ఊబకాయం, అధిక బరువు ముప్పు పెరుగుతుంది. నిద్ర అస్థిరంగా ఉన్నప్పుడు, లెప్టిన్, గ్రెలిన్ వంటి ఆకలి, సంపూర్ణతను సూచించే హార్మోన్లు అసమతుల్యత చెందుతా యి. దీనివల్ల ఆహారం ఎక్కువగా తింటూ ఉంటారు. కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేసే సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. తద్వారా బరువు పెరుగుతారు.

రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది.. దీర్ఘకాలిక నిద్ర లేమి రోగనిరోధక వ్యవస్థపై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. శరీరానికి స్థిరంగా తగినంత విశ్రాంతి లేనప్పుడు, అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించే దాని సామర్థ్యం రాజీపడు తుంది. అవసరమైన రోగనిరోధక కణాలు, ప్రతిరోధకాలను ఉత్పత్తి చేసే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గిపోతుంది. షుగర్ పెరుగుతుంది.. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజూ 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం మధుమేహం నిర్వహణను గణనీయంగా క్లిష్టతరం చేస్తుంది. నిద్రలేమి ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం శరీరానికి మరింత సవాలుగా మారుతుంది. రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోతే.. హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఈ కారకాలు డయాబెటిస్ ఉన్న వ్యక్తుల్లో బ్లడ షుగర్ లెవల్స్‌ను తగ్గంచడం కష్టం అవుతుంది.


# జుట్టు ఎందుకు రాలుతుంది?





జుట్టు రాలడం నేడు చాలా కామన్ ప్రాబ్లమ్. దీనికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అలాంటి కారణాలు ఏంటి? ఏం చేస్తే సమస్య జుట్టు రాలడం తగ్గుతుందో తెలుసుకోండి. చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకూ జుట్టు రాడం అనేది చాలా కామన్ ప్రాబ్లమ్. దీనిని తగ్గించాలంటే ముందుగా నూనె రాయాలని చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు కానీ, అది ఒక్కటే సొల్యూషన్ కాదు. నూనె రాస్తే జుట్టు తేమగా మారుతుంది. దీంతో పాటు పోషక లోపం వల్ల కూడా జుట్టు ఊడుతుంది. మన బాడీలోని పోషకలోపం మన జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, జుట్టు రాలడం సమస్య అయితే నూనె కొనే ముందు కొన్ని విషయాలు తెలుసుకోండి. జుట్టుకి నూనె రాయకపోవడం వల్లే సమస్య కాదు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. మనకి ఉన్న హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. పౌష్టికాహారం తీసుకోకపోతే జుట్టు ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది. కేవలం అన్నం తింటే సరిపోదు. శరీరానికి పోషకాలు అవసరం. ప్రోటీన్స్ తీసుకోవాలి. అదే విధంగా, కుటుంబం వారసత్వం జుట్టుపై ఎఫెక్ట్ వస్తుంది. బట్టతల వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉంది. మీ ఇంట్లో ఎవరికైనా సమస్య ఉంటే ఈ సమస్య ఉంటుంది. బాడీలోని హార్మోన్ల మార్పులు జుట్టు రాలడానికి కూడా కారణాలు. థైరాయిడ్, అలోపేసి యా, ఆటో ఇమ్యూన్ సమస్యలు కూడా జుట్టు రాలడానికి కారణాలు. వీటితో పాటు.. ఒత్తిడి, నిద్రలేమి, ఏవైనా సమస్యలకి మందులు వాడడం, ఏదైనా ట్రీట్‌మెంట్ తీసుకోవడం, వృద్ధాప్యం, బరువు తగ్గడం, పొల్యూషన్ వంటి కారణాలు కూడా జుట్టు రాలడానికి కారణాలు.

ఐరన్ లానే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకోవడం చాలా ముఖ్యం. మన జుట్టు కెరాటిన్ ప్రోటీన్‌తో తయారవుతుంది. అందువల్ల, మన శరీరంలో ప్రోటీన్ లేకపోవడం జుట్టు ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇది జుట్టు పల్చబడడం, జుట్టు రాలడానికి కారణమవుతుంది. కాబట్టి, పుష్కలంగా ప్రోటీన్ ఫుడ్ తీసుకోండి. ఏం తినాలంటే..ముందుగా చెప్పినట్లు పోషకాల లోపం కారణంగా జుట్టు రాలుతుంది. దీనిని తగ్గించేందుకు ఐరన్ లోపమే కారణం. శరీరంలో హిమోగ్లోబిన్ మనకు మంచి మొత్తంలో ఐరన్ అవసరం. రక్తస్థాయిలు సరిగ్గా ఉన్నప్పుడే యాక్సిడెంట్స్ శరీర కణాలకు చేరుతాయి. వెంట్రుకలకి ఆక్సిజన్ సరిగ్గా అందినప్పుడే జుట్టు కుదుళ్ళు బలంగా అవుతాయి. కాబట్టి ఐరన్ ఫుడ్స్ తీసుకోవాలి.





పోషకాలు.. ప్రోటీన్, ఐరన్‌తో పాటు బయోటిన్ కూడా తీసుకోవాలి. దీనికోసం చాలా మంది బయోటిన్ గమ్మీస్ తీసుకుంటున్నారు. జుట్టు ఆరోగ్యంలో బయోటిన్ చిన్న పాత్రే పోషిస్తుంది. దీని లోపం పెద్దగా ఎఫెక్ట్ చూపించదు. అదే విధంగా, విటమిన్ డి లోపం, జింక్ లోపం, శరీరంలో విటమిన్ ఎ అధికంగా ఉండడం వల్ల జుట్టు రాలిపోతుంది. అదే విధంగా విటమిన్ ఇ లోపం, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లోపం, విటమిన్ సి లోపం, అలాగే విటమిన్ బి3 లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. కాబట్టి ఈ పోషకాలన్నీ శరీరంలో సరిగ్గా ఉండేలా చూడాలి. అయినా తగ్గకపోతే.. చుండ్రు కారణంగా జుట్టు రాలుతుంది. కాబట్టి, ఈ సమస్యని తగ్గించుకోవాలి. అయినా సమస్య తగ్గకపోతే ముందుగా డాక్టర్‌ని కలిసి సలహాలు, సూచనలు తీసుకోవాలి. వీటివల్ల సమస్య పరిష్కారమవుతుంది.

# ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారుచేసుకోండి..!









చలికాలంలో పెదవులు పొడిబారడం సహజం. లే చలికాలం.. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పెదవులు పొడిగా అయిపోవడం, పగలడం.. వంటివి జరుగుతూ ఉంటాయి. పెదవులకు తేమనందించడానికి, మృదువుగా ఉంచుకోవడానికి లిప్‌బామ్ అప్లై చేసుకుంటూ ఉంటాం. మరి వాటిలోని రసాయనాలు నోటిలోకి వెళితే ప్రమాదం. అయితే వాటిని ఇంట్లోనే చేసుకునే లిప్‌బామ్‌లతో మృదువుగా, తాజాగా మార్చేసుకోవచ్చు.

దానిమ్మగింజలతో... మూడు పెద్ద చెంచాల దానిమ్మ గింజల రసానికి రెండు చెంచాల కొబ్బరి నూనె కలపాలి. దీన్ని గిన్నెలోకి తీసుకుని ఆరేడు నిమిషాలు చిన్న మంటపై వేడి చేయాలి. కాస్త దగ్గరపడింది అనిపించాక పాత్రలోకి తీసుకొని చల్లార్చాలి. దీన్ని లిప్‌బామ్‌లా వాడుకోవచ్చు. దీన్ని ఫ్రీజ్‌లో పెట్టి స్టోర్ చేసుకోవచ్చు. పెద్ద చెంచా పెట్రోలియం జెల్లీని చిన్న గాజుపాత్రలోకి తీసుకోవాలి. దానికి రెండు చెంచాల బీట్‌రూట్ పొడిని కలపాలి. ఒక పాత్రలో బాగా మరిగిన వేడి నీళ్లను తీసుకొని దాంట్లో ఈ పాత్రను ఉంచి, మొత్తం కలిసేదాకా కలపాలి. తర్వాత దాన్ని ఏదైనా చిన్నపాత్రలోకి తీసుకొని ఆరనిస్తే గట్టిపడుతుంది. ఇది పెదాలకు తేమతోపాటు సహజ రంగునీ అందిస్తుంది. దీన్ని ఫ్రీజ్‌లో స్టోర్ చేసుకోవచ్చు.

కోకో పౌడర్... రెండు టీస్పూన్ల పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడిచేయాలి. దీనికి చెంచా కోకో పౌడర్ కలిపి కొన్ని సెకన్లు చెంచాతో తిప్పాలి. పొడి డబ్బాలోకి తీసి చల్లారనిచ్చి ఫ్రిజ్‌లో ఉంచి వాడుకోవచ్చు. కోకోపౌడర్‌లో పెదవులను సంరక్షించే సహజ గుణాలున్నాయి. ఇది పెదవులు నల్లగా మారకుండా చూసుకుంటుంది.



రోజా రేకలు... టీస్పూన్ పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో కొన్ని సెకన్లు వేడిచేసి, అందులో రోజా రేకల చూర్ణం వేసి కలపాలి. నిమిషం తర్వాత దింపేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడే ఏదైనా పాత్రలోకి తీసుకోవాలి. దీన్ని ఫ్రీజ్‌లో పెట్టి స్టోర్ చేసుకోవచ్చు. పెద్ద చెంచా పెట్రోలియం జెల్లీని చిన్న గాజుపాత్రలోకి తీసుకోవాలి. దానికి రెండు చెంచాల బీట్‌రూట్ పొడిని కలపాలి. ఒక పాత్రలో బాగా మరిగిన వేడి నీళ్లను తీసుకొని దాంట్లో ఈ పాత్రను ఉంచి, మొత్తం కలిసేదాకా కలపాలి.గులాబీలోని గుణాలు పెదాలకు పోషణను అందించి మంచి రంగును అందిస్తాయి.



షియా బటర్.. టేబుల్ స్పూన్ చొప్పున షియా బటర్, బీస్ వ్యాక్స్‌లను ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఈ మిశ్రమానికి రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె చేర్చి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయాలి. కరిగేవరకూ ఈ మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. టీస్పూన్ పెట్రోలియం జెల్లీని డబుల్ బాయిలింగ్ పద్ధతిలో కొన్ని సెకన్లు వేడిచేసి, అందులో రోజా రేకల చూర్ణం వేసి కలపాలి. నిమిషం తర్వాత దింపేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడే ఏదైనా పాత్రలోకి తీసుకోవాలి.తర్వాత దాన్ని కిందకి దింపి మూత ఉన్న చిన్న గాజు డబ్బాలో పోయాలి. చివరగా ఈ ద్రవానికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని కూడా చేర్చి...చల్లారనిస్తే సరి. నేచురల్ లిప్‌బామ్ తయారైపోతుంది.




## హరిణ్యారెడ్డితో 27న రాహుల్ పెళ్లి

సంగీత్ వేడుకల్లో క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ రాకస్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్‌ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చిపోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుకను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. నిశ్చితార్థం సమయంలో కూడా రాహుల్ ఆమెకు ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్ గిఫ్ట్ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. నవంబర్ 27 ఉదయం 5 గంటల సమయంలో వీరి వివాహం జరగనుందని తెలుస్తుంది. కాగా, 'నాటు నాటు' పాట ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సిప్లిగంజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అభినందించిన విషయం తెలిసిందే. బోనాలు, వినాయక చవితి స్పెషల్ పాటలతో రాహుల్‌కు అపారమైన క్రేజ్ ఉంది.



## భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే

### కొట్టిపడేసిన హీరో రామ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళు_తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.



## రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్

### మూవీపై నిర్మాతల్లో పెరిగిన విశ్వాసం





ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4ఐ లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100ఐ లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది.



## 28న అఖండ-2 ప్రీరిలీజ్ ఈవెంట్

ముఖ్య అతిథిగా రానున్న సిఎం రేవంత్ నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'అఖండ-2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.



## 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ఫ్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలీజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.



## వారణాసి లెవల్లో ఎన్టీఆర్-నీల్ మూవీ ప్రమోషన్ ?

వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారాణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా, మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్ధారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించ బోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,